తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
15 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :





## నేటి సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు



### జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగాఈ నెల 15న నారాయణపేట జిల్లాకు రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి సోమవారం రానున్న సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఆదివారం హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి రౌండ్ సర్కిల్లో భారీ కేడ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం మినీ స్టేడియం గ్రౌండ్లో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించి, విఐపి గ్యాలరి, పబ్లిక్ గ్యాలరీ, మీడియా గ్యాలరీ, బ్యారికెట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు, పార్కింగ్ బందోబస్తు, విఐపి కాన్వాయ్ కు బందోబస్తు, పార్కింగ్ డైవర్షన్ మొదలగు విషయాలపై పోలీసు అధికారులకు భద్రత పరమైన సూచనలు ఇచ్చారు. ఎస్పీతో పాటు డిఎస్పీ. ఎన్ లింగయ్య, సీఐలు శివ శంకర్, రామ్ లాల్, కాంగ్రెస్ నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి, ఎస్ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అందరి కష్టసుఖాలను పంచుకుంటా..!

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
అందరి కష్టసుఖాలను పంచుకుంటా అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కౌన్సిలర్ తిరుమల వెంకటేశ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బిఆర్ఎస్‌కు చెందిన రజక సంఘం నాయకులు, కార్యకర్తలు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన రజక సోదరులకు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ లలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 లకే సిలిండర్, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షలకు పెంచడం, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలతో పాటుగా అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నరాన్నారు. రజక సంఘం సమస్యలను సాధ్యమైనంత వరకు నా పరిధి మేరకు, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సిజె బెనహర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఎన్‌పి వెంకటేష్, జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ సాయిబాబా, మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, ఐఎన్ టియుసి రాములు, కౌన్సిలర్ తిరుమల వెంకటేశ్, కౌన్సిలర్ ఖాజా పాషా, బుద్దారం సుధాకర్ రెడ్డి, మల్లు నర్సింహా రెడ్డి, జెసిఆర్, ఏర్పుల నాగరాజు, జగదీష్, రజక సంఘం నాయకులు దుర్గేష్, మల్లేష్, చెన్నయ్య, రవి, నర్సింహా, చంద్ర మౌళి, కృష్ణయ్య, నిరంజన్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

## శారదమ్మకు నివాళులర్పించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు

**మహబూబ్ నగర్ బ్యూరో (జన్మ సాక్షి)**



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి పి. చెంద్రశేఖర్ మాతృ మూర్తి శారదమ్మ మృతి సందర్భంగా ఆదివారం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, గండీడు మాజీ ఎంపీపీ కొమిరి లక్ష్మయ్యలు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలోని చంద్రశేఖర్ ఇంటికి వెళ్లి శారదమ్మ భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను వారు ఓదార్చారు.



## బిఆర్ఎస్‌కు షాక్

### నర్వ జడ్పీటీసీ జ్యోతికిరణ్ ప్రకాష్ రెడ్డి రాజీనామా

**మక్తల్, ఏప్రిల్14(జనం సాక్షి)**
నర్వ మండల జడ్పిటిసి జ్యోతి కిరణ్ ప్రకాష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. 3లో..

## రాజ్యాంగాన్ని రక్షిద్దాం..!

### బాబాసాహెబ్ ఆశయాలు కొనసాగిద్దాం

### అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, ఏప్రిల్ 14(జనంసాక్షి)**
భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్నా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి పురస్కరించుకొని హుస్నాబాద్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..ఓటు హక్కు ద్వారా ఎన్నికలు జరుపుకోవాలని రాజ్యాంగంలో చేర్చిన



వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.

# అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగాలి



మక్తల్ ఏప్రిల్ 14 (జనంసాక్షి)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణ కేంద్రంలోని 167 జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి నర్సింలు, లక్ష్మారెడ్డి ,కట్ట సురేష్ కుమార్ గుప్తా, బి.గణేష్ కుమార్ ,ఏ. రవికుమార్, గొల్లపల్లి శంకరమ్మ నారాయణ, పి.నర్సింలు, శంషొద్దీన్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, మందుల నరేందర్, వాకిటి హనుమంతు, వల్లంపల్లి లక్ష్మన్న, వాకిటి శ్యామ్ గాయత్రి అనిల్ ,హనుమంతు, లక్ష్మన్న, అసముద్దీ న్, పెద్దింటి మల్లేష్, కల్లూరి గోవర్ధన్, అబ్దుల్ రెహమాన్, ప్రవీణ్, శివకుమార్, నర్సింలు గౌడ్, రాములు, వడ్డే బాలరాజ్, మొగులప్ప, నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు పాల్గొన్నారు



మక్తల్ ఏప్రిల్ 14 (జనంసాక్షి)

లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మక్తల్ అంబేద్కర్ చౌరస్తా నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి లైన్స్ క్లబ్ అధ్యక్షులు లైన్ బి అంబదాస్ రావు, రీజన్ చైర్ పర్సన్ లైన్ ఎస్ రమేష్ రావు పూల పూలమాలను సమర్పించి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ లైన్ సభ్యులు అంజన్ ప్రసాద్, రీజియన్ సెక్రటరీ టి నాగరాజు, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, జైపాల్ రెడ్డి, చారి,సుకన్య శేఖర్, థాన్ సింగ్, శ్రీనివాసులు, కావలి తాయప్ప, జి శరణప్ప, కే రవికుమార్ గౌడ్ పాల్గొన్నారు.



నాగర్ కర్నూల్ఆర్సీ ఏప్రిల్ 14(జనం సాక్షి):

నాగర్ కర్నూల్ జిల్లా అంటరానితనం మీద అలుపెరుగని పోరాటం చేసి సమాజంలో అణగారిన వర్గాల ఆరాధ్య దైవంగా కీర్తించబడుతున్న భారత రాజ్యాంగ నిర్మాత ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆఫీసు నందు నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బంది సమక్షంలో బిఆర్ అంబేద్కర్‌కి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్మిన్ జగన్, గౌస్ పాషాతో పాటు దాదాపుగా 20 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మఖ్తల్ ఏప్రిల్ 14 (జనంసాక్షి)

నర్వ మండల పరిధిలోని రాయికోడులో



అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్వ ఎస్సై సిహెచ్ కురుమయ్య హాజరై గ్రామ పెద్దలు, ఇతర నాయకులతో పాటు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కేఎన్ స్వామి, యం నారాయణ రెడ్డి, ఖాజా మైనొద్దీన్, ఎన్. వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు మల్లేష్, పి.ఆనంద్, డి.రాములు, మార్కు, నవుసు వెంకటయ్య, మశన్న,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మ్యాతరి గోపాల్, కే శ్రీనివాసులు, వార్డు సభ్యులు రాము, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



మల్దకల్ ఏప్రిల్ 14 (జనం సాక్షి)

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలో కుర్తి రావులచెరువు, గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం మహనీయుడు విగ్రహాన్నికి జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, మధుసూదన్ బాబు,పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపిపి గోవింద్,గట్టు కృష్ణమూర్తి, సత్యనారాయణ, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,మాజీ ఉప సర్పంచ్ సిక్కిల మల్దకల్, భగవంతుడు, పెదొడ్డి రామకృష్ణ, గోపాల్, మాజీ సర్పంచులు ఆంజనేయులు, ప్రకాశ్, మాజీ ఎంపిటిసి రాములు,మహబూబ్ ఆలీ, కర్ణకర్, ఎల్కూర్ నర్సింహులు, జంగం శేఖరయ్య, జంగం రాజశేఖర్, మధు, తిమ్మప్ప, నరేష్, గజ్జెలన్న తదితరులు పాల్గొన్నారు.



మక్తల్ ఏప్రిల్ 14 (జనంసాక్షి)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా నర్వ మండల కేంద్రంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తో పాటు రాష్ట్ర కల్లు గీతా కార్మిక డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. డా.బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈ. డీ. హరినాథ్ రెడ్డి, ఏటిఓ యాదగిరి, కార్మిక శాఖ అధికారి రాజ్ కుమార్, ఎస్సీ వసతి గృహాల వార్డెన్లు, అంబేద్కర్ సంఘం సభ్యులు తదితరులు శరణప్ప, సూర్య కాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నారాయణపేట ఎంపిపి కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి ఎంపిపి అమ్మకోళ్ళ శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ బాలాజీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కృష్ణ ఏప్రిల్ 14 (జనం సాక్షి )

మండలం గుడెబల్లూర్ గ్రామ పంచాయతీల్లో 133వ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆదివారం చిత్ర పటానికి పూలమాలలు వేసి గ్రామ ప్రజలు నివాళులర్పించారు.



నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగం రచించి వారి భవిష్యత్తు కోసం కృషి చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్ ఆదర్శ ప్రాయుడని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా నారాయణపేట లో అంబేద్కర్ విగ్రహానికి ఆయనతో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పూల మాలలు వేసి ఘన నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సత్య యాదవ్, ఎస్.విజయ్ కుమార్, రఘువీర్ యాదవ్, నందు నామాజీ,సిద్ది వెంకట్రరాములు, కృష్ణ, శ్యామ్ సుందర్ గౌడ్, అపిరెడ్డి పల్లి రాము, పాండు, లక్ష్మి కాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మల్దకల్ ఏప్రిల్ 14 (జనంసాక్షి)

మండల కేంద్రంలోని అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్ లోఅంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోపాల్, పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాముడు,స్కూల్ కరస్పాండెంట్ జయనందం, తుర్కంబాయి తిమ్మప్ప,ప్రిన్సిపల్ రాజశేఖర్, దానియేలు, ఏర్పుల ఆంజనేయులు,బొస్క రాజు, పరుశు రాముడు, లక్ష్మీనారాయణ, బట్టి రాజు, మల్లికార్జున్ గౌడ్, గడ్డం భాస్కర్, పెద్ద రంగన్న, దేవరాజు, గార్లపాడు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

మహనీయుడు జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నారాయణపేట పట్టణంలోని సీవీఆర్ భవన్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొని నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డాచిట్టెం పర్ణిక రెడ్డి. ఈ కార్యక్రమంలో సరఫ్ నాగరాజ్, సదాశివరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, సంతోష్ కుమార్, బోయ శరణప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

నారాయణపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు. యల్లాప్ప మాదిగ సీనియర్ నాయకులు, ఆనంద్ మాదిగ, అంబెద్కర్ సంఘం నాయకులు, నారాయణపేట టౌన్ అధ్యక్షుడు ఆనంద్ మాదిగ, వెంకటేష్ మాదిగ,అధికార ప్రతినిధి అశోక్ మాదిగ, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ మాదిగ, ఉపాధ్యక్షులు మహేష్ మాదిగ, కోశాధికారి, కార్యవర్గ సభ్యులు క్రాంతి మాదిగ, శివ మాదిగ, అంబెద్కర్ సంఘం నాయకులు, ప్రేమ్ కుమార్, సూర్యకాంత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

భారత రత్న డాక్టర్ బి.అర్.అంబేద్కర్ 133 వ జయంతి సందర్భముగా ఆదివారం మహబూబ్ నగర్ పట్టణంలోనీ బస్ స్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌లు పూల మాలల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిడి.పాండు తదితరులు పాల్గొన్నారు.



చిన్నంబావి ఏప్రిల్ 14 (జనం సాక్షి)

చిన్నంబావి మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాదిగ దండోరా నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, బహుజన సమాజ్ పార్టీ నాయకులు కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెబ్బేటి రామచంద్రారెడ్డి, కృష్ణ ప్రసాద్ యాదవ్, బీచుపల్లి యాదవ్, రంజిత్ కుమార్, తేజ రెడ్డి, పుల్లారెడ్డి, వడ్డేమాన్ బిచ్చన్న, మునిస్వామి, డి ఎన్ కృష్ణ, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బిజినేపల్లి ఏప్రిల్ 14 (జనం సాక్షి)

సమాజంలోని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే వారిగా ఆయన అడుగుజాడల్లో ముందుకు నడవాలని ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పాలెం గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వా జన్మదినాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిన్న బీరయ్య, తీగల సువర్ణ, అడ్వకేట్ రామచందర్, టీచర్ విష్ణు కారువంగ తులసిదాస్, దశరథం సొప్పరి బాలస్వామి, ఐల రవీందర్ రెడ్డి, శివకుమార్ ఆర్మీ వెంకటయ్య, నాగయ్య, చంద్రశేఖర్, అంజి ఎం శ్రీనివాస్ గౌడ్, అర్జున్ సుల్తాన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి అండగా ఉంటా..!

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీకంద్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని టౌన్ లోడింగ్ అన్ లోడింగ్ హమాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. భవిష్యత్తు బాగుండాలంటే కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అందుకు మీ అందరి సహకారం, ఆశీస్సులు కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ కావాలని ఆయన చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు హమాలి సంఘం కోసం గడియారం చౌరస్తా వద్ద షెడ్ నిర్మాణం చేశామని, భవిష్యత్తులో మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని ప్రతి ఒక్కరూ ఓ సైనికుడిలా కాంగ్రెస్ పార్టీ విజయం లో భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ గడ్డ బిడ్డ, మన కన్నీళ్లు తుడిచేందుకు మన తోడై, మన కష్టాలను తెలిసిన తోబుట్టువుగా మన అభివృద్ధి కి బాటలు వేస్తాడని ఆయన చెప్పారు. మన బిడ్డల భవిష్యత్తు కోసం, మన తలరాతలను మనం రాసుకునే అద్భుతమైన అవకాశం ఇంతకుముందు రాలేదనీ, ఇప్పుడు వచ్చిన అవకాశాన్ని మనం సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు ఎన్పి వెంకటేష్, కిల్లెల గోపాల్, మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు, హమాలి సంఘం సభ్యులు శ్రీనివాస్, వెంకటేష్, రామచంద్రయ్య, గోపాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం జోలికొస్తే తన్ని తరిమేస్తాం

**రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత దేశంలోని ప్రతి పౌరుడి బాధ్యత**

**జాతీయ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



భారత రాజ్యాంగం జోలికొస్తే ఎవ్వరినైనా సరే తన్ని తరిమేస్తామని రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత దేశంలోని ప్రతి పౌరుడి బాధ్యతా అని జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ బేకరి వెంకటస్వామి అన్నారు. ఆదివారం జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ కో-ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి జిల్లా బృందంతో కలిసి భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, వాక్ స్వాతంత్రం కల్పిస్తూ భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ సారి 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్నే మార్చేస్తామని పిచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని ఈ అంశాన్ని దేశ ప్రజలంతా గమనించాలని ఆయన కోరారు. రాజ్యాంగాన్నే మార్చేస్తే ఈ దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనారిటీ మరియు బడుగు బలహీన వర్గాల ప్రజలు స్వేచ్ఛగా బతికేందుకు అవకాశమే ఉండదన్నారు. కాబట్టి భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత దేశంలోని ప్రతీ ఒక్క పౌరుని పై ఉందని, ఈ సున్నితమైన అంశాన్ని గుర్తించి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భాజపా పార్టీని బొంద పెట్టి రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు అందరు కంకణ బద్దులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం జోలికొస్తే ఎంతటి వారినైనా తన్ని తరిమేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గండీటి చిన్న, బ్యాగరి అరేందర్, జిల్లా అధికార ప్రతినిధి గుడ్ల రవికుమార్, సీనియర్ నాయకుడు మూలే దామోదర్, హన్వాడ రాజు, పిసి యాదయ్య, గోపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి



**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపు**

**భారీ ఎత్తున జన సమీకరణ**

**పటాన్చెరు ఏప్రిల్ 14 (జనం సాక్షి)**

ఈనెల 16వ తేదీన సుల్తాన్పూర్‌లో నిర్వహించ తలపెట్టిన బిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి సభ విజయవంతంపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. సుల్తాన్పూర్ లో ఏర్పాటు చేసిన భారీ ప్రజా ఆశీర్వాద సభకు పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరు కాబోతున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులు, జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని కాలనీల నుండి కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ప్రజలు సభకు హాజరయ్యేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త వహించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ మెదక్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్ పూర్ ఎంపీపీ దేవానందం, అమీన్పూర్ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ ఎంపిపి శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, వెంకటేష్ గౌడ్, అఫ్జల్, రాజేష్, మల్లారెడ్డి, మేరాజ్ ఖాన్, బండి శంకర్, శ్రీశైలం, చెన్న రెడ్డి, కృష్ణ కాంత్, విశాల్, రాజు, షకీల్, శ్రీపాల్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు షాక్

ఈ సందర్భంగా జెడ్పిటిసి జ్యోతి కిరణ్ ప్రకాష్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ అందరి సహకారంతో జడ్పిటిసిగా 4000 పైచిలుకు మెజార్టీతో గెలిపించిన పార్టీ పెద్దలకు నాయకులకు నర్వ మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో 15 ఏళ్ళుగా పనిచేశామని అసెంబ్లీ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి కట్టుబడి పని చేశామని అయినా పార్టీలో సరైన గుర్తింపు లేదని అన్నారు. అలంకారంగా మారిన పదవి మమ్మల్ని ఐదు సంవత్సరాలుగా బాధలకు గురిచేసిందని నమ్మిన కార్యకర్తలకు ప్రజలకు ఏమి చేయలేక పోవడం, పార్టీలో కొంత కోటరీ మమ్మల్ని ఎన్నో బాధలకు గురి చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పార్టీ నియమాలకు కట్టుబడి పని చేసిన కూడా అధిష్టానం కావాలని పక్కకు పెట్టడం బాధ కలిగించింది. వీటన్నిటిని ఎదుర్కొంటూ నమ్ముకున్న కార్యకర్తలకు ప్రజలకు నా వంతుగా సహాయ సహకారం అందించి ఉన్న దాంట్లో కొంత జెడ్పి నిధులతో, మండలని కి వచ్చిన నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. మండలంలో జరిగే కార్యక్రమాలకు ప్రోటోకాల్ పాటించకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురిచేసిన అవమానాలు పంటి బిగువున భరిస్తూ నిద్రలేని రాత్రులు గడుపుతూ మా ప్రయాణాన్ని ప్రజల కొరకు భరించడం జరిగిందని అన్నారు. అందుకే ఇక ఎంతమాత్రం బిఆర్ఎస్‌లో కొనసాగలేమని గ్రహించి నేడు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నామన్నారు. ఇన్నేళ్లు అండగా ఉన్న నర్వ మండల ప్రజలకు నాయకులకు జడ్పీటీసీ గా అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెంకు వారు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు, అభిమానులతో చర్చించి భవిష్యత్ నిర్ణయం తీసుకుంటామని వారు తెలియజేశారు.



## గీతా కార్మికులకు అండగా ఉంటా

**హుస్నాబాద్, ఏప్రిల్ 14(జనంసాక్షి)**

హుస్నాబాద్ శివారులో ఇటీవల అగ్నిప్రమాదానికి గురైన తాటి ఈత వనాలను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రమాదం జరిగిన ఘటన కారణాలపై గీతా కార్మికులతో అడిగి తెలుసుకున్నారు. ఈత ,తాటి వనాలు కాలిపోవడంతో ఉపాధి కోల్పోయిన గీతా కార్మికులకు అండగా ఉంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. అది ప్రమాదవశాత్తు ,లేక కుట్రపూరితమా అని ఎక్సైజ్ అధికారుల దృష్టికి ,పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీని వల్ల వారికి ఉపాధి కోల్పోయి నష్టం జరిగిందని ,ఎక్సైజ్ ,పోలీస్,ఫైర్ అధికారులకు రాష్ట్ర వ్యాప్తంగా ఇది ప్రకృతి సంపద ఎక్కడ కూడా అగ్నికి గురి కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్‌లో ఈత, తాటి వనల మొక్కల పెంపకంపై ఎక్సైజ్ అధికారులతో మాట్లాడి వాటికి ఉపాధి హామీ కింద చెట్లు పెట్టే కార్యక్రమం నీళ్లు పోసే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. కాలిపోయిన చెట్ల గురించి అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుంచి సహకారం అందెలా చూస్తానని గీత కార్మికులకు హామీ ఇచ్చారు.

## సామాజిక, ఆర్థిక సమానత్వానికై పోరాడదాం

**సదాశివపేట ఏప్రిల్ 14 జనం సాక్షి:**



రాజ్యాంగ నిర్మాత ,దేశంలో అన్ని వివక్షులకు వ్యతిరేకంగా పోరాడిన మహా నాయకుడు ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు. నేడు భారత రాజ్యాంగ నిర్మాత డా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అనిల్ ,మల్లేశం, శ్రీకాంత్ మహేష్ ప్రభు శ్రీశైలం ఆనంద్ పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ ఆశయాలు కొనసాగిద్దాం



**చిలప్ చేడ్/ఏప్రిల్/జనంసాక్షి :** ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి మండల కేంద్రమైన చిలప్ చేడ్, చిట్కుల్, చండూర్, ఫైజాబాద్, బండపోతుగల్, అజ్జమర్రి, గంగారం, సోమక్కపేట్, గౌతాపూర్, గ్రామాలలో ప్రపంచ మేధావి మహనీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు బేగరి బాల్ రాజ్, ఉపాధ్యక్షులు సుభాష్, మండల కార్యదర్శి గొలుసుగూరి సత్యం,అధ్యక్షులు న్యాత శ్రీనివాస్, మాజీఉప సర్పంచ్ హనుమంతు, ఎంపిటిసి మన్నె మల్లయ్య, అర్జున్, ప్రకాష్, కృష్ణ,కుమార్,రమేష్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు



**హుస్నాబాద్, ఏప్రిల్ 14(జనంసాక్షి)** నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు హుస్నాబాద్ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘ సభ్యులు స్థానిక చౌరస్తా వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సావుల కనకయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బోజు రవీందర్,సావుల రవీందర్, రాజమౌళి తుమ్మరాజు, గద్దల సాయి, అరుణ, రాజేశ్వరి పవన్, తదితరులు పాల్గొన్నారు.



**చేర్యాల ఏప్రిల్ 14 (జనం సాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేద్దామని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ కమిటీ సభ్యులు జంగిలి యాదగిరి, డీహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామగళ్ల నరేష్, గూడెపు సుదర్శన్, నంగి కనకయ్య, ఆవుశర్ల కృష్ణ, సిద్దిరామ్ భద్రయ్య,గోమారం నర్సయ్య, ఎగుర్ల ఎల్లయ్య, అందె బాబు, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



**చేర్యాల ఏప్రిల్ 14 (జనం సాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంత పురస్కరించుకొని ఆదివారం చేర్యాల మండలం కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పోతిరెడ్డిపల్లి గ్రామంలో అన్నదానం నిర్వహించి చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఆకునూరు, మాసిరెడ్డిపల్లి, రాంపురం, దొమ్మాట కడవెరుగు, చుంచనకోట, వీరన్నపేట, ముస్త్యాల, వేచరేణి ఆయా గ్రామాలలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.



**సదాశివపేట ఏప్రిల్ 14 జనం సాక్షి :** సదాశివపేట పట్టణంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం సదాశివపేట పట్టణ మరియు మండల అధ్యక్షులు గొంగ్లూర్ ప్రభు ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, సదాశివపేట కౌన్సిలర్లు చౌదరి ప్రకాష్, శ్రీశైలం, ఉత్సవ కమిటీ సభ్యులు గొంగులూరు ప్రజిత్ కుమార్, నాగులపల్లి కుమార్, బీటి సునీల్ ,విజయ్, భరత్ వివిధ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు సామాజిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**సదాశివపేట ఏప్రిల్ 14 జనం సాక్షి :** కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు ఆధ్వర్యంలో ఆదివారం నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామ్ రెడ్డి, పట్నం సుభాష్ చోటు కంది కృష్ణ మణి, లాజర్ అనిల్ గౌడ్, సుధాకర్, నితిన్, దిలీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.



**దౌల్తాబాద్ ఏప్రిల్ 14(జనం సాక్షి)** మండల వ్యాప్తంగా, దౌల్తాబాద్ మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, పార్టీల, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, జిల్లా కో ఆప్షన్ సయ్యద్ రహీముద్దీన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పడాల రాములు, బిజెపి మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బందారులాలు,నాయకులు ఆది వేణుగోపాల్, పోతరాజు కిషన్, కుమ్మరి నరసింహులు, పడాల మల్లేశం, ముత్యం గారి స్వామి, గొల్ల శేఖర్, తుమ్మల గణేష్, సతీష్,తదితరులు పాల్గొన్నారు.



**చిన్నశంకరంపేట ఏప్రిల్ 14 జనం సాక్షి** ప్రజల ప్రాణ రక్షణ రాజ్యాంగం కల్పించిందే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు ముత్తిగళ్ళ రామ చంద్రం, అన్నారు. ఆదివారం చిన్నశంకరంపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని ఖాజాపూర్, ఆగ్రహం, సూరారం, మడూర్, గజగట్లపల్లి తదితర గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు రామచంద్రం, రాష్ట్ర కార్యదర్శి బందెల సాయిలు, జిల్లా అధికార ప్రతినిధి బాలస్వామి, మండల అధ్యక్షుడు గడ్డం సురేష్, కార్యవర్గ సభ్యులు సుధాకర్, ఆకారం, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



**హుస్నాబాద్, ఏప్రిల్ 14(జనం సాక్షి)** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేశ్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.



**కొల్చారం ఏప్రిల్ 14 (జనం సాక్షి)** మండలం కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని స్థానిక నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని రాజ్యాంగం అమలు చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు



**బెజ్జంకి,ఏప్రిల్ 14,(జనం సాక్షి):** మండల కేంద్రంలో ఆదివారం భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు అంబేద్కర్ సంఘం ఘనంగా నిర్వహించారు.గ్రామపంచాయితి ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆహార భద్రత కమిటీ సభ్యులు ఒరుగంటి ఆనంద్, ఎంపిపి నిర్మల, జెడ్పిటిసి కవిత,తాజా మాజీ సర్పంచ్ మంజుల పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం దేవరకద్ర నియోజకవర్గంలోని భూత్పురు మున్సిపల్ కేంద్రంలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యావత్ సమాజానికి స్ఫూర్తిదాయకమని స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ ప్రాంత ప్రముఖ్ స్వామి అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏబీవీపీ పాలమూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సండే ఫర్ సొసైటీ కార్యక్రమంలో భాగంగా ఎంవిఎస్ కళాశాల ఎస్సీ హాస్టల్లో స్టూడెంట్ ఆఫ్ డెవలప్మెంట్ సభ్యులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ వ్యవస్థ ప్రముఖ్ కార్ణ్ రామచంద్ర, పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్ కుమార్, జిల్లా సంఘటన మంత్రి మల్లికార్జున్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ, వంశీ, గణేష్, అరుణ్, అరవింద్, శివరాం, సిద్ధూ, తదితరులు పాల్గొన్నారు .



**వీపనగండ్ల ఏప్రిల్ 14 (జనం సాక్షి)** వీపనగండ్ల మండల కేంద్రంలో మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భారీ ఎత్తున ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీలో కుల సంఘాలు రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు యువతి యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహనీయుల ఉత్సవాల కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి మండల కేంద్రంలో ఏప్రిల్ మాసంలో మహనీయుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా వ్యవస్థాపకులు మీసాల రామన్న, కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి డి. మురళి, పాము నాగశేషి, మరియు ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం జడ్చర్ల లోని అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే ఆమె ఇచ్చారు.

# రెండవసారి ఆశీర్వదించి ఎంపిగా గెలిపించండి

- రెండవసారి ఎంపీగా పోటీ చేసేందుకు పార్టీ అవకాశం ఇచ్చింది
- బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

రెండవసారి బిఆర్ఎస్ అధిష్టాన వర్గం నాకు ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించింద ని, మీరు కూడా రెండవసారి ఆశీర్వదించి ఎంపీగా గెలిపిస్తే మీ సేవ చేసుకుంటానని మహబూబ్ నగర్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం దేవరకద్ర నియోజకవర్గం లోని భూత్పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని



ప్రసంగించారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నం పెట్టే స్థాయికి ఎదిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీరు లేక పంటలు ఎండిపోయి రైతులు నష్టాలపాలవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలకు తాగునీరు, విద్యుత్తు, సరఫరా చేయడంలో , ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన విమర్శించారు. అనంతరం మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డిలు, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డిలు మాట్లాడుతూ ముగ్గురు ఎంపీ అభ్యర్థుల్లో స్థానికులు, పిలిస్తే పలికే నాయకులు మన ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి మాత్రమేనని అన్నారు. గతం లో పోటీ చేసిన అభ్యర్థులే మళ్ళీ ఈ సారి పోటీలో ఉన్నారని , బిజెపి కాంగ్రెస్ అభ్యర్థులు ఏనాడైనా ఇటు వైపు వచ్చారా అని వారు ప్రశ్నించారు. వచ్చే నెల 13 న పోలింగ్ ఉంటుందని, ప్రతి కార్యకర్త అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసిన దాని కంటే రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి కారు గుర్తుకు ఓటు వేసి మన్నె శ్రీనివాస్ రెడ్డి ని గెలిపించాలని వారు కోరారు.

# కామ్రేడ్ రాములు ఆశయాలను సాధిస్తాం



## సంస్మరణ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

**వీపనగండ్ల ఏప్రిల్ 14(జనం సాక్షి)**

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. కామ్రేడ్ అమరజీవి ఎం. రాములు సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కామ్రేడ్ ఎం రాములు అమరజీవి అని, ధన్యజీవి అని, ఆయన అనారోగ్యంతో 63 ఏళ్ల వయసులో మరణించడం బాధాకరమని ఆయన విద్యార్థి ఉద్యమంలోనూ, ఉపాధ్యాయ ఉద్యమంలోనూ, సైన్స్ ఉద్యమంలోనూ, ట్రేడ్ యూనియన్ ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారన్నారు. ఎం.రాములుకు ఇచ్చే నిజమైన నివాళి నేడు సిపిఎం అనుసరిస్తున్న రాజకీయ విధానాన్ని పునికి పుచ్చుకొని అందరూ కూడా సిపిఎం రాజకీయ విధానాన్ని ప్రజల్లోకి తీసుకపోవడం కార్పొరేట్ అనుకూల, మతోన్మాద బిజెపిని చిత్తు చిత్తుగా ఓడించడం ప్రధాన కర్తవ్యమన్నారు. బిజెపి హిందూ- ముస్లిం తగాదాలు పెంచి ఓట్ల రాజకీయం ఆడుతుందని దీన్ని వ్యతిరేకించాలని అన్నారు. ఈ రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ జ్యోతి, పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, నాగిరెడ్డి, భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాల్ రెడ్డి, పుట్ట ఆంజనేయులు, మేకల ఆంజనేయులు, లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణయ్య,మహబూబ్ పాషా, ఎం రాజు, వేణుగోపాల్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది, మండల నాయకులు వి కృష్ణయ్య, బాలగౌడ్, నాగరాజ్,ఆశన్న, నిరంజన్, నాయకులు సాయి లీల, రేణుక,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల మందపై వీధి కుక్కల దాడి 60 గొర్రెలు మృతి

## సుమారు రూ.3 లక్షల ఆస్తి నష్టం

**మక్తల్, ఏప్రిల్14(జనంసాక్షి)**



పొలంలో ఆపిన గొర్రెల మందపై వీధి కుక్కలు దాడి చేయగా 60 గొర్రెలు మృతి చెందిన సంఘటన నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలో చోటుచేసుకుంది. ప్రతి రోజు మాదిరిగా ముష్టిపల్లి గ్రామానికి చెందిన కుర్వ యాంకి రాజు తన గొర్రెలను గ్రామ శివారులోని ఓ రైతు పొలంలో ఆపడం జరిగింది. రాత్రి సమయంలోనే గొర్రెల కాపరి యాంకి రాజు పొలం నుండి ఇంటికి వచ్చి ఇంటి వద్దే నిద్రించాడు.అర్ధరాత్రి తర్వాత గొర్రెల మంద పై వీధి కుక్కలు దాడి చేసి చంపినట్లు భావిస్తున్నారు. ఆదివారం ఉదయం గొర్రెల మంద వద్దకు వెళ్ళిన కుర్వ యాంకి రాజుకు గొర్రెలు చనిపోయి ఉండడం కనిపించి బోరుమన్నాడు. సమీపంలోనే కొన్ని వీధి కుక్కలు కూడా గొర్రెలను పీక్కుతింటున్నాట్లు కనిపించింది. వెంటనే సమాచారాన్ని గ్రామస్తులకు చేరవేశాడు. దాదాపు ఈ సంఘటనలో రూ .3 లక్షల మేరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. ప్రభుత్వపరంగా బాధితుడిని ఆదుకోవాలని ముష్టిపల్లి గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ప్రమాదవశాత్తు గాయపడిన వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**చిన్నంబావి ఏప్రిల్ 14 జనం సాక్షి**



ఉగాది రోజున ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడినటువంటి వ్యక్తుల పరామర్శించిన మాజీ కొల్లాపూర్ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి. చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామానికి చెందిన ఎల్లారెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అలాగే అదే గ్రామానికి చెందిన ఎంపీటీసీ లక్ష్మి కురుమయ్య కుమారుడు ప్రమాదవశాత్తు కిందపడిన విషయం తెలిసి వారి కుమారుడిని పరామర్శించడం జరిగింది. తన వెంట ఎంపీపీ సోమేశ్వరమ్మ, జడ్పిటిసి వెంకటరామమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, శ్రీధర్ రెడ్డి, చిన్నారెడ్డి, స్వాములు, మహి చంద్ర, వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

# సీఎం రేవంత్‌పై నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు పడాల రాములు

**దౌల్తాబాద్ ఏప్రిల్ 14(జనం సాక్షి)**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు పూటకో పార్టీ మార్చే కత్తి కార్తీకకు లేదని మండల అధ్యక్షుడు పడాల రాములు అన్నారు. మొన్నటి దాకా రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన కార్తీక నేడు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కార్తిక ఆరు గ్యారెంటీలతో దుబ్బాకలో ప్రచారం చేసినప్పుడు సోయి లేదా అని మండి పడ్డారు. రాజకీయం చేయడం అంటే అమీన్ పూర్ భూముల్లో ప్రజలను మోసం చేసినట్టు కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బండారు లాలు,కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, యూత్ మండల అధ్యక్షుడు సూరంపల్లి ప్రవీణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పడాల మల్లేశం,మల్లారెడ్డి, సంపత్ రెడ్డి, డాకొల్ల ఆంజనేయులు గౌడ్, బ్యాగరి రాజు, తలారి యేసు పాల్గొన్నారు.

# నూతన విద్యా జ్యోతి పాఠశాల ప్రారంభించిన సత్యనారాయణ ఉపాధ్యాయులు

**కృష్ణ ఏప్రిల్ 14 (జనం సాక్షి)**

మండలం గుడెబల్లూర్ గ్రామ ఛత్రపతి శివాజీ మహారాజ్ చౌరస్తా జాతీయ రహదారి పక్కన ఇంగ్లీష్ మీడియం నర్సరీ నుండి 5వ తరగతి వరకు చిన్నారులకు నూతన విద్యా జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల సత్యనారాయణ ఉపాధ్యాయులు ప్రారంభించారు. మండలంలోని చుట్టూ ఉన్న గ్రామంలో చిన్నారులకు చదువుకోవాలని తల్లి,తండ్రుల, పేరు, ప్రతిష్టలు కీర్తి పొందాలని ఉన్నత శిఖరాలకు చక్కగా చదువుకోవాలని పాఠశాల ప్రారంభించారు .సత్యనారాయణ ఉపాధ్యాయులు గత 25 సంవత్సరాలు నుండి ఉపాధ్యాయులుగా ఉద్యోగం చేస్తూ మహారాష్ట్రంలోని 15 సంవత్సరాల నుండి మరియు మన తెలంగాణలో ఎంఎంఎస్ పాఠశాలలో లిటిల్ ఏంజెల్స్‌లో కొన్ని సంవత్సరాలు పాటు ప్రైవేటు ఉపాధ్యాయులుగా పనిచేశారు. అన్ని విధాలుగా అనుభవం కలిగి ఉన్న సీనియర్ ఉపాధ్యాయులు నాణ్యత విద్య కోసం డిజిటల్ క్లాస్ కూడా ప్రారంభిస్తామని అన్నారు.



# రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**వీపనగండ్ల, ఏప్రిల్ 14 (జనం సాక్షి)**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా కుల వివక్ష పోరాట సమితి (కెవిపిఎస్) ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రాధాకృష్ణ మాట్లాడుతూ... కెవిపిఎస్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహిస్తామని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ మురళీధర్, స్కైలాబ్ బాబు, గంధం నాగరాజు హాజరయ్యారని తెలిపారు. రక్తదానం చేసిన వారిలో డాక్టర్ వంశీకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు గంధం భగత్, ఉపాధ్యాయులు డి.రాముడు జె. గంగన్న, బోరెల్లి. వెంకటేష్, డి. మురళీధర్, మధుగని నరసింహ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**బిజినేపల్లి ఏప్రిల్ 14 (జనం సాక్షి)**



మండల కేంద్రానికి చెందిన పాప కంటి కృష్ణయ్య 60 ఆదివారం ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నెల్లికటి మహేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ బాలస్వామిలు పరామర్శించి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

# నేడు సింగారంలో డికే అరుణ బిజెపి ఇంటింటి ప్రచారం

## జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీనివాసులు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈ నెల 15నుంచి రెండు రోజులపాటు బిజెపి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.అందులో భాగంగా ఈ నెల 15న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి డికే అరుణ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారని, నారాయణపేట పట్టణంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు.జాతీయ స్థాయితో మొదలు గ్రామ స్థాయి బూత్ అధ్యక్షులందరూ ఇంటింటి ప్రచారం లో పాల్గొంటారని తెలిపారు. ముచ్చటగా మూడో సారి కేంద్రంలో బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.